మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 8.12.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 14+32 Pages SUNDAY Supplement | సంపుటి (Volume): 14 ॥ సంచిక (Issue): 163 ॥ వెల (Price) రూ.8.00

సప్తమి

ఆదివారం, సూర్యోదయం: 6-34, సూర్యాస్తమయం: 5-42. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం శుక్ల పక్షం తిథి: సప్తమి ఉదయం 9-44 వరకు, తదుపరి అష్టమి. నక్షత్రం: శతభిషం సాయంత్రం 4-03 వరకు. వర్జ్యం: రాత్రి 10-10 నుంచి రాత్రి 11-41 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-17 నుంచి సాయంత్రం 5-40 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-12 నుంచి సాయంత్రం 4-56 వరకు. అమృతకాలం: ఉదయం 9-05 నుంచి ఉదయం 10-38 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



- భారతీయ విద్యార్థిని హత్య చేసిన రూమ్మేట్
- చవకైన దీర్ఘకాల రుణాలపై రైతుల పట్టు
- బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ ఆలయానికి నిప్పు!
- డిసెంబర్ 21న ప్రపంచ ధ్యాన దినోత్సవం
- 50 లక్షల కోసం కేంద్రమంత్రికి బెదిరింపులు

-లోపలి పేజీలో..




## 'ఇండియా' కూటమికి బీటలు!

పార్టీల మధ్య మొదలైన అసమ్మతి రాగం

కాంగ్రెస్‌పై అసంతృప్తి

మమతకు పెరుగుతున్న ప్రధాన పార్టీల మద్దతు

› 8

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు కేసీఆర్‌కు ఆహ్వానం

ప్రభుత్వ ఆధ్వర్యంలో 9న నిర్వహించనున్న తెలంగాణతల్లి విగ్రహ విష్కరణ కార్యక్రమానికి రావాల్సిందిగా ప్రధాన ప్రతిపక్ష నేత, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం ఆహ్వానించారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసానికి వెళ్లిన పొన్నం బృందం కేసీఆర్‌కు ఆహ్వాన పత్రిక అందజేసింది.

› 2




## తెలంగాణ తల్లిపై హైకోర్టులో పిల్

ముదురుతున్న విగ్రహ వివాదం

గళం విప్పుతున్న తెలంగాణ

విగ్రహ ప్రతిష్ఠాపనను ఆపాలని జూలూరు గౌరీశంకర్ పిటిషన్



హైదరాబాద్, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం సోమవారం (డిసెంబర్ 9న) సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని › 2వ పేజీలో



తెలంగాణ తల్లి విగ్రహం రూపు మార్చడాన్ని నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నర్సంపేటలో ర్యాలీ



తెలంగాణ భవన్‌లో శనివారం తనను కలిసిన లగచర్ల బాధితులతో మాట్లాడిన అనంతరం చిన్నారిని పలకరిస్తున్న బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

# రద్దయ్యే దాకా రణం

## లగచర్లలో భూసేకరణను అడ్డుకుంటం: కేటీఆర్

**అన్యాయంగా పెట్టిన కేసులను వెనక్కి తీసుకోవాలి**

**అసెంబ్లీలో లగచర్ల సమస్యలను లేవనెత్తుతాం**

**అండగా ఉంటామని బాధితులకు కేటీఆర్ భరోసా**

**కేసులు నిలిపివేయాలని వికారాబాద్ ఎస్పీకి ఫోన్**

**రసమయి బాలకిషన్ రూపొందించిన 'నమ్మి నానబోస్తే' లఘు చిత్రం విడుదల**

*లగచర్ల బాధితులు చేసిన పోరాటానికి ప్రభుత్వం దిగి వచ్చింది. 'ఫార్మా' నోటిఫికేషన్ రద్దు చేసుకున్నది. అవే భూములను పారిశ్రామిక కారిడార్ పేరుతో సేకరించడం మానుకోవాలి. నోటిఫికేషన్‌ను పూర్తిగా రద్దు చేయాలి. గిరిజన భూములను వదిలిపెట్టి, సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబానికి వెల్దండలో ఉన్న 500 ఎకరాల భూములను సేకరించి పరిశ్రమల కోసం ఉపయోగించాలి.*

*- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్*

హైదరాబాద్, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ): లగచర్లలో భూసేకరణ రద్దయ్యే దాకా తమ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుందని, అప్పటి దాకా పోరాటం కొనసాగుతుందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు స్పష్టంచేశారు. ప్రభుత్వం భూసేకరణ బాధితులపై అన్యాయంగా పెట్టిన కేసులన్నింటినీ బేషరతుగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పోరాటంలో వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. శనివారం లగచర్ల బాధితులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను తెలంగాణభవన్‌లో కేటీఆర్‌ను కలిసి వివరించారు. బాధితుల యోగక్షేమాలను కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం వేధింపులను మాని బాధితుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పోలీసుల ద్వారా బాధిత కుటుంబాలను వేధించడం మానుకోవాలని, ప్రజలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం ఇలా చేయడం తగదని హితవు చెప్పారు. ఈ విషయంలో ఆయన వికారాబాద్ జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడారు. బాధితులపై పెట్టిన అక్రమ కేసుల › 2వ పేజీలో

## 22ఏ భూముల్లో.. 420 దందా!

**50% భూవాటాతో బేరసారాలు**

## కోట్ల విలువైన భూములపై మంత్రి కన్ను

**అసలేంటీ భూముల కథ?**

ప్రభుత్వం పేదలకు అసైన్ చేసిన భూములు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉన్నవి, దేవాదాయ, వక్ఫ్ భూములు, సీలింగ్, అర్బన్ సీలింగ్ భూములు, సివిల్ కోర్టులు అటాచ్ చేసినవి, వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, రెవెన్యూ, ఆదాయపు పన్ను, సెంట్రల్ ఎక్సైజ్ శాఖలు తమ బకాయిల కింద ఆధీనంలో పెట్టుకున్న భూములను 22ఏ సెక్షన్ కింద చేర్చారు. ఈ భూముల క్రయ, విక్రయాలు నేరం.



**ఫైళ్ల దిద్దుబాటు పనుల్లో సీనియర్ ఐఏఎస్**

**దగ్గరుండి చక్కబెడుతున్న మంత్రి కొడుకు**

**గ్రేటర్ పరిధిలో 5 వేల ఎకరాల గుర్తింపు**

**వాటి కోసం 2700 దరఖాస్తులు పెండింగ్**

**కొండాపూర్, తెల్లాపూర్, సుల్తాన్‌పూర్‌లో 230 ఎకరాలకు ఇప్పటికే ఒప్పందం**

హైదరాబాద్, డిసెంబర్ 7(నమస్తే తెలంగాణ): 22ఏ జాబితాకెక్కిన భూములపై ప్రభుత్వంలోని ఓ కీలక మంత్రి కన్ను పడినట్టు తెలిసింది. పలు కారణాలతో ఈ జాబితాలోకి ఎక్కిన భూములను అందులోంచి తప్పించి వాటికి ప్రైవేటుగా పట్టాలు ఇవ్వడంపై ఆయన మంత్రాంగం చేస్తున్నట్టు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. నిజానికి ఈ భూములపై నిషేధం ఉంది. వీటి క్రయవిక్రయాలు నేరం కూడా. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 22ఏ నిషేధిత జాబితాలో దాదాపు 5 వేల ఎకరాలకు సంబంధించి 2,700 వినతి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆ మంత్రి తన › 7వ పేజీలో



## డీజిల్ ఆటోలు ఔటర్ అవతలకే!


**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు**

**భగ్గుమంటున్న ఆటో కార్మిక సంఘాలు**

**ఇప్పటికే 'ఉచిత బస్సు'తో ఆత్మహత్యలు**

**ఇప్పుడు మరో పిడుగు వేశారంటూ ఆగ్రహం**

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ): మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో తమకు ఊపిరాడనివ్వకుండా చేసిన కాంగ్రెస్ సర్కార్ ఇప్పుడు డీజిల్ ఆటోలను నగరం వెలుపలికి తరలించాలని ప్రతిపాదించడంపై ఆటో డ్రైవర్లు భగ్గుమంటున్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు పథకంతో ఉపాధి కోల్పోయి, కుటుంబాన్ని పోషించుకోలేక రాష్ట్రవ్యాప్తంగా 52 మందికి పైగా ఆటోడ్రైవర్లు ఆత్మహత్యకు › 10వ పేజీలో




## ఓన్లీ మండే.. త్రీ అవర్స్ లిమిట్!

సోషల్ వెల్ఫేర్ ఆఫీస్‌లో నయా రూల్

ఎక్కడా లేనివిధంగా విజిటింగ్ అవర్స్

ఒక్క సోమవారమే ఆఫీస్‌కు రావాలి

2 నుంచి 5 గంటల వరకే పరిమితం

తల్లిదండ్రులు, ఉద్యోగ సంఘాల ఫైర్

## గురుకుల బాటలో బీఆర్‌ఎస్ నేతల అరెస్టు

› 10






## వద్దంటే ఫ్రీ బస్సు బంద్ చేస్తం

ప్రశ్నించిన మహిళపై మంత్రి తీవ్ర అసహనం › 3

మిగతా హామీలు రెండేండ్లలో పూర్తి

మంత్రి శ్రీధర్‌బాబు





## చేయని రుణమాఫీనే అడుగుతరా?

చేసిన దాన్ని ప్రచారం చేయరా?

రూ. 2 లక్షలపైన రుణమాఫీపై కాంగ్రెస్ నేతల ప్రశ్నలపై › 7

ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి ఆగ్రహం

## పెంపు గోరంత.. ప్రచారం కొండంత!


- హోంగార్డుల డీఏ పెంపు కేవలం రూ.79 › 11
- రూ.1,000 పెంచినట్టుగా సర్కారు ప్రచారం
- వీక్లీ పరేడ్ అలవెన్స్ పెంపూ వంద రూపాయలే
- హోంగార్డుల వెతలు పట్టించుకోని ప్రభుత్వం
- డ్యూటీ అలవెన్సులు విడుదల చేయని సర్కారు
- ఎనిమిదేండ్లలో రూ.17 వేలు పెంచిన కేసీఆర్
- హోంగార్డుల్ని పర్మినెంట్ చేయాలి: శ్రీనివాస్‌గౌడ్

## సీఎం కప్ టోర్నీలో విద్యార్థి మృతి

**వాలీబాల్ ఆడుతూ కుప్పకూలిన సాయిప్రణీత్** › 3

**దవాఖానకు తరలిస్తుండగా మృతి**

**వనపర్తిలో విద్యార్థుల రాస్తారోకో**






## పెరిగిందెక్కడ? తగ్గుడే!

రాష్ట్రంలో వరి సాగు, ధాన్యం ఉత్పత్తిపై వ్యవసాయ శాఖ రిపోర్ట్!

- అకాల వర్షానికి తడిసిన ధాన్యం



సిద్దిపేట జిల్లా దుబ్బాకలో శనివారం కురిసిన అకాల వర్షానికి మార్కెట్‌యార్డుకు రైతులు తెచ్చిన ధాన్యం తడిసిపోయింది. టార్పాలిన్ కప్పినా ఫలితం లేకుండా పోయింది.

- సీఎం రేవంత్, మంత్రులు చేస్తున్న ప్రకటనలు అబద్ధమని తేల్చిన ముందస్తు అంచనా నివేదిక
- నిరుడు కంటే 0.41% తగ్గిన వరి సాగు విస్తీర్ణం
- 54,000 టన్నులు మైనస్‌లోకి ధాన్యం ఉత్పత్తి
- పత్తి సాగు విస్తీర్ణం కూడా 1.98 శాతం తగ్గుదల

హైదరాబాద్, డిసెంబర్ 7(నమస్తే తెలంగాణ): ప్రపంచంలోనే అత్యధిక ధాన్యాన్ని తెలంగాణ రాష్ట్రం ఉత్పత్తి చేసింది. తెలంగాణ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ వానకాలం సీజన్‌లో 66.77 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. 153 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అయింది. ఇదీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు ఇతర మంత్రులు చెప్తున్న మాట. కానీ, వ్యవసాయ శాఖ తాజాగా వెల్లడించిన అధికారిక గణాంకాలు మరో విధంగా ఉన్నాయి. వ్యవసాయ శాఖ › 7వ పేజీలో